திராவிட ద్రావిడ ದ್ರಾವಿಡ

# DRAVIDIAN UNIVERSITY

ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

Srinivasavanam, KUPPAM - 517 426 (A.P.)

**Prof. C. VARADARAJULU NAIDU**
M.Sc., M.Phil., Ph.D.
REGISTRAR

ఆంధ్రజ్యోతి తేది.17.03.2011 నాడు ప్రచురించిన శీర్షిక "తప్పుల కుప్పం వర్శిటీ" వార్తకు వివరణ, ఈ ఖండనను అదే పేజీలో ప్రచురించమని కోరడమైనది.

01. లేటరల్ ఎంట్రీ విధానం 2008-09 మరియు 2009-10 సంవత్సరానికి మాత్రమే జరిపింది. మూడు సంవత్సరాలు అని చెప్పడం అవాస్తవం.

02. యూనివర్సిటి సంవత్సరానికి ఆర్ట్స్ స్టూడెంటుకు రూ.3500/- మరియు సైన్సు స్టూడెంటుకు రూ.6000/- ఫీజు మాత్రమే వసూలు చేయటం జరిగినది. అదనంగా ఫీజు వసూలు చేయడం లేదు. లేటరల్ ఎంట్రీ ద్వారా సుమారు ఒక కోటి డెబ్బై లక్షలు మాత్రమే యూనివర్సిటికి ఫీజుల రూపంలో వచ్చింది. పదిహేను కోట్లు వచ్చింది అనడం సరికాదు.

03. ఒక విద్యార్థి ఫెయిల్ అయిన సబ్జెక్టు మాత్రమే పరీక్ష రాసే విషయంలో సిలబస్‌ను పరిగణ లోనికి తీసుకుంటారు. అన్ని సబ్జెక్టులు మరల రాసే విషయంలో ఈ యూనివర్శిటీ సిలబస్ మాత్రమే అనుసరిస్తారు.

04. పరీక్షలకు రెండు రోజుల ముందు అడ్మిషన్ ఇచ్చారనటం అవాస్తవం.

05. అన్ని సర్టిఫికేట్లు పూర్తిగా పరిశీలించిన తరువాత మరియు విద్యార్థి, స్టడీసెంటరు కో-ఆర్డినేటర్ల నుండి పది రూపాయల నాన్-జుడీషియల్ స్టాంపు మీద స్వంత పూచీకత్తు తీసుకుని అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. సర్టిఫికేట్లు పరిశీలించకనే అడ్మిషన్లు ఇచ్చారనటం అవాస్తవం.

06. యూనివర్శిటీ వారు అడ్మిషన్లను తీసుకున్న తరువాత సర్టిఫికేట్లను ఆయా సంబంధిత యూనివర్శిటీల నిర్ధారణకు పంపడం జరుగుతుంది.

07. ద్రావిడ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా లేటరల్ ఎంట్రీ విధానంలో ఇప్పటికి ఒక్క బ్యాచ్ (2008-09)కు మాత్రమే అదీ మొదటి, రెండవ సంవత్సరానికి గాను అడ్మిషన్ మరియు పరీక్షలు నిర్వహించడం జరిగినది. కానీ ఫలితాలు ఇప్పటివరకు వెలువరించలేదు. 90 శాతానికి పైగా పాస్ అయినారనటం పూర్తిగా అవాస్తవం.

Phone: 08570-278220 (O), 08570-278230 (Fax); Cell: 99496 32093; E-mail: registrar_du@rediffmail.com

08. లేటరల్ ఎంట్రీ విషయంగా మొదట వేసిన కమిటీలో వారు దరఖాస్తుల్ని పరిశీలన చేయలేదు. ఆయా సంబంధిత యూనివర్సిటీలకు నిర్ధారణకు పంపమని, నిర్ధారణ జరిగిన తరువాత మాత్రమే పరీక్షలు నిర్వహించమని సూచించారు.

09. 2సంవత్సరాలు వ్యవధి జరిగిపోయినందువల్ల విద్యార్థుల నుంచి వారి తల్లితండ్రుల నుంచి స్టడీ సెంటరు వారికి యూనివర్సిటీ వారికి తీవ్ర ఒత్తిడి వస్తున్నందువలన మరొక కమిటీని నియమించి పరీక్షలు జరిపి సరియైన సర్టిఫికేట్లు ఉన్నవారికి మాత్రమే ఫలితాలు ప్రకటించటం జరుగుతుంది.

10. 2008-09 సంవత్సరానికి బెంగుళూరు సెంటరు నుంచి 64 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పూర్తిగా తిరస్కరించడమైంది.

11. ద్రావిడ విశ్వవిద్యాలయం చట్టం సెక్షన్ 5 (**XXVi**) ప్రకారం ఇండియాలోనే కాకుండా బయట దేశాల్లో కూడా కళాశాలల్ని గుర్తించుకోవచ్చు. ద్రావిడ విశ్వవిద్యాలయానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(డెక్) నుంచి దూరవిద్య ద్వారా కోర్సుల్ని నిర్వహించుకునేందుకు **F.No.DEC/DU/KPM/AP/2008, dt. 07.11.2008** లేఖ ద్వారా అనుమతి ఉంది.

12. పి.హెచ్.డి అడ్మిషన్ల విషయం గౌరవ హైకోర్టులో ఉన్నది. దూరవిద్య ద్వారా జరిగిన పరీక్షలకు సంబంధించి కాపీయింగ్ విషయాన్ని పరిశీలించడానికి విశ్వవిద్యాలయం లోని నలుగురు అధ్యాపకులతో కమిటీని నియమించడమైనది. కమిటీ సూచనల మేరకు చర్య చేపట్టడమౌతుంది.

రిజిస్ట్రార్
17/8/11